ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 29.12.2025 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్రం త్వరలో ప్రారంభించనున్న జాతీయ తయారీ మిషన్ కు రాష్ట్రాలు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.
2. ఆరావళి పర్వత శ్రేణి నిర్వచనానికి సంబంధించిన వివాదంపై సుప్రీం కోర్టు ఈ రోజు స్వచ్ఛందంగా విచారణ జరుపుతుంది.
3. ఉత్తర భారత దేశంలో దట్టమైన పొగమంచు వల్ల రైలు , విమాన సేవలకు తీవ్ర అంతరాయం కలిగింది.
4. తిరువనంతపురంలో భారత శ్రీలంక మహిళా జట్ల మధ్య జరిగిన నాలుగవ T20 క్రికెట్ మ్యాచ్ లో భారత జట్టు 30 పరుగుల తేడాతో విజయం సాధించింది.

**PM-CHIEF SECRETARIES:**

రాష్ట్రాలు తయారీ రంగాన్ని ప్రోత్సహించాలని , 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 'ను మెరుగుపరచాలని , భారత్‌ను భౌగోళిక సేవా రంగంలో ఒక కీలక శక్తిగా మార్చాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. త్వరలోనే జాతీయ తయారీ మిషన్ ( NMM) ప్రారంభిస్తామని, ప్రతి రాష్ట్రం దీనికి అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని, అంతర్జాతీయ కంపెనీలను ఆకర్షించేలా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. న్యూఢిల్లీలో జరిగిన ఐదవ జాతీయ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల సదస్సును ఉద్దేశించి ప్రధానమంత్రి మాట్లాడారు. "వికసిత భారత్ కోసం మానవ వనరులు " అనే ఇతివృత్తంతో ఈనెల 26వ తేదీ నుంచి మూడు రోజుల పాటు ఈ సదస్సు సాగింది. భారత్‌కు ఉన్న జనాభా లాభాన్ని ప్రస్తావిస్తూ , దేశ జనాభాలో దాదాపు 70 శాతం మంది పని చేసే వయస్సులో ఉన్నారని, ఇది చరిత్రలో అరుదైన అవకాశమని ప్రధాని పేర్కొన్నారు. ఆర్థిక పురోగతితో కలసి ఈ జనాభా శక్తి వికసిత భారత్ లక్ష్య సాధనను వేగవంతం చేస్తుందని తెలిపారు. యువ జనాభా శక్తితో ముందుకు సాగుతున్న "రిఫార్మ్ ఎక్స్ ప్రెస్"పై భారత్

ప్రయాణిస్తున్నదని, ఈ వర్గాన్ని శక్తివంతం చేయడమే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యమని అన్నారు. దేశం తదుపరి తరం సంస్కరణలను అమలు చేస్తూ , ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదిగే దిశగా ముందుకు సాగుతున్న సమయంలో ఈ సదస్సు జరుగుతోందని మోదీ అన్నారు. "మేడ్ ఇన్ ఇండియా" ముద్ర నాణ్యతకు, గ్లోబల్ పోటీతత్వానికి చిహ్నంగా మారాలని ప్రధానమంత్రి చెప్పారు. "జీరో డిఫెక్ట్, జీరో ఎఫెక్ట్" నినాదానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు , దిగుమతులపై ఆధారాన్ని తగ్గించి ఆర్థిక స్థిరత్వాన్ని పెంచేందుకు దేశీయ తయారీ కోసం 100 ఉత్పత్తులను కేంద్రం –రాష్ట్రాలు కలిసి గుర్తించాలని ఆయన సూచించారు. యువత ఉపాధి అవకాశాల కల్పనలో పర్యాటకం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొంటూ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించే విధంగా కనీసం ఒక పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేయడానికి ప్రతి రాష్ట్రం రోడ్‌మ్యాప్ సిద్ధం చేయాలని సూచించారు. జాతీయ క్రీడా క్యాలెండర్‌ను గ్లోబల్ క్రీడా క్యాలెండర్‌కు అనుసంధానించాల్సిన అవసరం ఉందని, 2036 ఒలింపిక్స్‌కు వేదికగా ఉండే లక్ష్యంతో భారత్ ముందుకు సాగుతున్నందు వల్ల ఆ అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మౌలిక వసతులు , క్రీడా వ్యవస్థను సిద్ధం చేయాలని అన్నారు. భారత్ ప్రపంచానికి ఆహార గిడ్డంగిగా మారాలనే ఆకాంక్షతో , అధిక విలువ కలిగిన వ్యవసాయం , పాడి పరిశ్రమ, మత్స్య రంగాలపై దృష్టి పెట్టి ఎగుమతులను ప్రోత్సహించాలని ఆయన అన్నారు. ప్రాచీన పత్రాలు , తాళపత్ర గ్రంథాలయ డిజిటలైజేషన్ కోసం జ్ఞాన్ భారత్ మిషన్‌ను ఉపయోగించాలని కృత్రిమ మేధస్సు ( AI) ఉపయోగించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో జరిగిన చర్చల ఆధారంగా ప్రతి రాష్ట్రం 1, 2, 5 10 సంవత్సరాల లక్ష్యాలతో 10 ఏళ్ల కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని , వాటి అమలును పర్యవేక్షించడానికి సాంకేతికతను వినియోగించాలని ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. ఈ ఇతివృత్తం కింద అతి బాల్య దశలో విద్య పాఠశాల విద్య నైపుణ్యాల పెంపు ఉన్నత విద్య క్రీడలు ఇతర నైపుణ్యాలు కార్యకలాపాలకు సంబంధించినా ఐదు కీలక రంగాలపై సవివరంగా చర్చలు జరుగుతున్నాయి.

**NSD**

**SC'S CRUCIAL SUO MOTU-ARAVALLI**:

ఆరావళి పర్వతాల నిర్వచనానికి సంబంధించిన వివాదంపై సుప్రీంకోర్టు స్వచ్ఛందంగా చేపట్టిన కీలక విచారణ ఈరోజు జరగనుంది. ప్రభుత్వ హామీల నేపథ్యంలో పర్యావరణపరంగా కీలకమైన ఈ పర్వత శ్రేణి పరిరక్షణపై వ్యక్తం అవుతున్న ఆందోళనలను ఈ విచారణలో పరిశీలించే అవకాశం ఉంది. సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో ప్రచురించిన కారణాల జాబితా (కాజ్‌లిస్ట్) ప్రకారం , ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) సూర్యకాంత్ , న్యాయమూర్తులు జే.కే. మహేశ్వరి ఏ.జి. మసీహ్‌లతో కూడిన ధర్మాసనం సువో మోటో రిట్ పిటిషన్‌ను

ఈరోజు విచారించనుంది. పర్యావరణపరంగా అత్యంత సున్నితమైన అరావళ్లి కొండశ్రేణి పరిరక్షణపై పెరుగుతున్న ఆందోళనల మధ్య , అలాగే దాన్ని కాపాడుతామని ప్రభుత్వం పదేపదే హామీ ఇస్తున్న నేపథ్యంలో, సుప్రీంకోర్టు ఈ అంశాన్ని స్వయంగా పరిగణనలోకి తీసుకుంది.

**NSD**

**TRAIN FIRING:**

టాటానగర్ నుంచి ఎర్నాకుళం వెళుతున్న ఎర్నాకుళం ఎక్స్ ప్రెస్ రైలులోని 2 బోగీలు నిన్న అర్ధరాత్రి సమయంలో అగ్ని ప్రమదానికి గురయ్యాయి. ఆంధ్రప్రదేశ్ లోని ఎలమంచిలి రైల్వే స్టేషన్ వద్దకు రాగానే మంటలను గమనించిన లోకో పైలెట్లు రైలుని ఆపి వేసి ప్రయాణికులను దింపి వేశారు. రెండు బోగీల్లోని ప్రయాణికుల సామగ్రి మొత్తం కాలిపోయింది. రైల్వే ఉన్నతాధికారులు స్టేషన్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు అందాల్సి ఉంది.

**NSD**

**VP-TWO DAY VISIT**:

ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ పుదుచ్చేరి, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో ఈరోజు నుంచి రెండు రోజుల పాటు పర్యటిస్తారు. మహాకవి సుబ్రహ్మణ్య భారతి విగ్రహాన్ని ఆవిష్కరించి ఆయన స్మార్ట్ సిటీ మిషన్ కింద ఒక గృహ నిర్మాణ ప్రాజెక్టును ప్రారంభిస్తారు. పాండిచ్చేరి విశ్వవిద్యాలయం 30వ శాతకోత్సవానికి ముఖ్య అతిథిగా ఉప రాష్ట్రపతి హాజరవుతారు.

**NSD**

**AISPLB**

బంగ్లాదేశ్‌లో హిందూ అల్ప సంఖ్యాక వర్గాలపై జరుగుతున్న దాడులను అఖిల భారత షియా పర్సనల్ లా బోర్డు ( AISPLB) తీవ్రంగా ఖండించింది. ఇస్లాం మతం అమాయక వ్యక్తులను హత్య చేయడాన్ని నిషేధిస్తుందని, మతం పేరుతో ఇలాంటి చర్యలకు పాల్పడేవారు వాటిని వెంటనే మానుకోవాలని బోర్డు పేర్కొంది. లక్నోలోని బడా ఇమాంబారాలో నిర్వహించిన AISPLB వార్షిక మహాసభలో ఈ మేరకు ప్రకటన చేశారు. ఈ సదస్సుకు వివిధ రాష్ట్రాల నుండి, బంగ్లాదేశ్ నేపాల్ నుంచి ఉలేమాలు, ముస్లిం పండితులు హాజరయ్యారు. AISPLB ప్రధాన కార్యదర్శి మౌలానా యాసూబ్ అబ్బాస్ మాట్లాడుతూ... ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న ప్రతి ఉగ్రవాద చర్యను ఖండిస్తున్నామని మహాసభ స్పష్టం చేసిందన్నారు. ఉగ్రవాదానికి

పాల్పడేవారు, ఉగ్రవాదులను ప్రోత్సహించేవారు లేదా వారికి ఏ విధమైన సహాయం అందించేవారంతా మానవాళికి శత్రువులని ఆయన తెలిపారు.

**NSD**

## IMD-WEATHER:

హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లో ఈనెల 31వ తేదీ వరకు దట్టమైన పొగ మంచు అలుముకుంటుందని భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈశాన్య భారతదేశం, ఉత్తరాఖండ్, తూర్పు మధ్యప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్లో హిమాలయ సానువుల దిగువ ప్రాంతంలో కూడా పొగ మంచు అలుముకుంటుంది. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఈరోజు తీవ్రమైన చలి ఉండే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా, జాతీయ రాజధాని ఢిల్లీ ప్రాంతంలో కాలుష్యం ఈ ఉదయం సివియర్ కేటగిరికి చేరుకుంది. ఉదయం 6 గంటలకు వాయు నాణ్యత సూచి 403 గా నమోదైనట్లు కేంద్ర కాలుష్యం నియంత్రణ బోర్డు తెలియజేసింది.

**NSD**

**TRUMP-ZELENSKYY MEET:**

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ తో తన సమావేశం ఫలవంతంగా జరిగిందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అన్నారు. రష్యాతో యుద్ధాన్ని ముగించే విషయమై ఒక శాంతి ప్రణాళిక రచించేందుకు సంబంధించి Ukraine అధ్యక్షుడు అమెరికా అధ్యక్షుడిని ఫ్లోరిడాలో నిన్న రాత్రి కలుసుకున్నారు . రెండు దేశాలు యుద్ధాన్ని అంతం చేసేందుకు సానుకూలంగా ఉన్న నేపథ్యంలో రష్యా , Ukraine శాంతి చర్చల్లో ప్రగతి సాధించామని ట్రంప్ చెప్పారు. రానున్న కొద్ది వారాల్లో ఈ శాంతి చర్చలు ఒక ముగింపుకు వస్తాయని , అత్యంత క్లిష్టంగా సాగిన చర్చల్లో భాగంగా ఇద్దరు నాయకులు వివిధ యూరప్ దేశాల నాయకులతో కూడా సంప్రదించారని ట్రంప్ చెప్పారు. జెలెన్స్కీ తో సమావేశానికి ముందు రెండు గంటల పాటు తాను రష్యా చెస్ట్ దీనితో మాట్లాడినట్లు కూడా ట్రంప్ తెలియజేశారు.

BYTE - TRUMP

**NSD**

## WOMEN'S CRICKET:

భారత్, శ్రీలంక మహిళా జట్ల మధ్య తిరువనంతపురంలోని గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ స్టేడియంలో నిన్న జరిగిన నాలుగో టీ20 క్రికెట్ మ్యాచ్ లో భారత్ 30 పరుగుల తేడాతో విజయం సాధించింది. ముందు బ్యాటింగ్ చేసిన భారత మహిళల జట్టు 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. స్మృతి మంధాన 87

పరుగులు చేశారు. సిరీస్‌లోని ఐదవ మ్యాచ్  రేపు ఇదే వేదికపై జరుగుతుంది. అయిదు మ్యాచ్ ల సీరీస్ లో భారత్ 4-0 ఆధిక్యంలో ఉంది. శ్రీలంక జట్టు ఆరు వికెట్ల నష్టానికి 191 పరుగులు చేసింది.

**NSD**

**EVE. BADMINTON NATIONAL CHAMPIONSHIP FINAL:**

విజయవాడలో జరిగిన  87వ సీనియర్ జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీలో రుత్విక్ సంజీవిఎస్ పురుషుల సింగిల్స్ టైటిల్ గెలుచుకున్నారు ఫైనల్ మ్యాచ్లో భారత్ రాకవును 21-16, 22-20 స్కోర్ తేడాతో ఈరోజు రిత్విక్ ఓడించి టైటిల్ గెలుచుకున్నారు.

**NSD**

**SHUKLA MP-I 29.12.2025**

**PM-CHIEF SECRETARIES**

Prime Minister Narendra Modi has called upon the States to encourage manufacturing, boost 'Ease of Doing Business' and make India a Global Services Giant. Mr Modi said that soon India would be launching the National Manufacturing Mission (NMM) and every State must give this top priority and create infrastructure to attract global companies. The Prime Minister said this while addressing the fifth National Conference of Chief Secretaries in New Delhi, which concluded yesterday. The three-day Conference began on the 26th of this month on the theme of Human Capital for Viksit Bharat.

Highlighting India's demographic advantage, the Prime Minister stated that nearly 70 percent of the population is in the working-age group, creating a unique historical opportunity which, when combined with economic progress, can significantly accelerate India's journey towards Viksit Bharat. The Prime Minister said that India has boarded the "Reform Express", driven primarily by the strength of its young population, and empowering this demographic remains the government's key priority.

Prime Minister remarked that the Conference is being held at a time when the country is witnessing next-generation reforms and moving steadily towards becoming a major global economic power. Noting that Viksit Bharat is synonymous with quality and excellence, Mr Modi urged all stakeholders to move beyond average outcomes. Emphasising quality in governance, service delivery and manufacturing, the Prime Minister stated that the label "Made in India' must become a symbol of excellence and global competitiveness.

In his address, the Prime Minister said that that India must pursue self-reliance with zero defect in products and minimal environmental impact, making the label 'Made in India' synonymous with quality and strengthen the government's commitment to 'Zero Effect, Zero Defect.' He urged the Centre and States to jointly identify 100 products for domestic manufacturing to reduce import dependence and strengthen economic resilience in line with the vision of Viksit Bharat. The Prime Minister

emphasised the need to map skill demand at the State and global levels to better design skill development strategies.

For livelihoods of youth, he observed that tourism can play a huge role. He urged the States to prepare a roadmap for creating at least one global level tourist destination and nourishing an entire tourist ecosystem. Mr Modi said that it is important to align the Indian national sports calendar with the global sports calendar. He said, as India is working to host the 2036 Olympics, it needs to prepare infrastructure and sports ecosystem at par with global standards. He observed that young kids should be identified, nurtured and trained to compete at that time. He urged the States that the next 10 years must be invested in them, only then will India get desired results in such sports events.

Prime Minister also emphasized that as India aspires to be the food basket of the world, there is a need to shift to high value agriculture, dairy, fisheries, with a focus on exports. He urged the States to use Gyan Bharatam Mission for digitization of manuscripts. He said that States may start a Abhiyan to digitize such manuscripts available in States. Once these manuscripts are digitized, AI can be used for synthesizing the wisdom and knowledge available. The Prime Minister also said that all States and UTs must prepare capacity building plan along with the Capacity Building Commission.

In the conclusion, Prime Minister Narendra Modi said that every State must create 10-year actionable plans based on the discussions of this Conference with 1, 2, 5 and 10 year target timelines wherein technology can be utilized for regular monitoring.

The three-day Conference emphasized on special themes which included Early Childhood Education; Schooling; Skilling; Higher Education; and Sports and Extracurricular Activities recognizing their role in building a resilient, inclusive and future-ready workforce.

**CB/ADARSH/ANAND/0339**

**VP VISIT:**

Vice President C. P. Radhakrishnan will arrive in Puducherry today on a day-long visit. The Vice President will launch a housing project under the Smart City Mission and hand over keys of five tenements to beneficiaries at Kamban Kalaiarangam in Puducherry. He will later unveil the statue of Mahakavi Subramania Bharatiyar at the Bharatiyar Memorial on Eswaran Koil Street. The Vice President will also interact with beneficiaries of the Smart Cities Mission housing project at the Kumaraguru Pallam site and inaugurate the Senior Secondary Block of Petit Seminar School at Moolakulam. In the afternoon, he will preside over the 30th Convocation of Pondicherry University at Kalapet, before departing from Puducherry Airport for Thiruvananthapuram to attend various programmes.

**JEETENDRA NP I 28.12.2025**

**SC'S CRUCIAL SUO MOTU-ARAVALLI**

The Supreme Court's crucial suo motu hearing on issues relating to the definition of the Aravalli Hills tomorrow is likely to address concerns over the protection of the ecologically fragile range in the light of the government's commitment. As per the causelist published on the website of the apex court, a Bench comprising Chief Justice of India (CJI) Surya Kant, and Justices J.K. Maheshwari and A.G. Masih will hear the suo motu writ petition titled "In Re: Definition of Aravalli Hills and Ranges and Ancillary Issues" tomorrow. The Supreme Court has taken up the issue on its own motion amid growing concerns over the protection of the ecologically fragile Aravalli range and the government's repeated assurance to protect it.The Union Ministry of Environment, Forest and Climate Change said the prohibition will apply uniformly across the Aravalli landscape, covering the mountain range from Delhi to Gujarat.
IANS/0126HRS

**AISPLB**
All India Shia Personal Law Board (AISPLB) has condemned the atrocities against Hindu minorities in Bangladesh. It said, Islam prohibits the killing of any innocent person and those doing so in the name of religion should refrain from it. The condemnation came at the AISPLB's annual convention held at the Bara Imambara in Lucknow. It was attended by Ulema and Muslim scholars from various states of India, as well as from Bangladesh and Nepal. AISPLB general secretary Maulana Yasoob Abbas said that the convention stated that every act of terrorism occurring worldwide is highly condemnable, and those who perpetrate terrorism, or patronise terrorists, or provide them with any kind of assistance are enemies of humanity.

**TRUMP-ZELENSKYY-TALKS**
Ukrainian President Volodymyr Zelenskyy met his US counterpart Donald Trump at Mar-a-Lago in Florida, over peace plan to end war with Russia. The US President said the meeting was "terrific" and a lot of progress had been made in Russia-Ukraine peace talks as both the countries are in favour of ending war. Addressing the press after the meet, Mr Trump said that the peace talks are expected to be finished in a few weeks and it's been a very tough negotiation. He further informed that both the leaders had phone call with several European leaders during their meeting. Mr Trump also had a phone call with Russian President Vladimir Putin of almost two-and-a-half hours, prior to his meeting with the Ukrainian President.

**[S/B - TRUMP - 17 SECS]**

**SHUKLA MP-I 29-12-2025**

**IMD-WEATHER**
India Meteorological Department (IMD) has issued an orange warning for dense to very dense fog conditions over Himachal Pradesh, Punjab, Haryana, Chandigarh, Delhi, Uttar Pradesh and Bihar till 31st of this month. Dense fog conditions are likely to prevail today over Northeast India, Uttarakhand, East Madhya Pradesh, Odisha, and

Sub Himalayan West Bengal. The Met department has also forecast cold wave conditions for today in parts over Delhi, Haryana, Chandigarh, Chhattisgarh, Madhya Pradesh and Punjab. According to the Weather Agency Uttar Pradesh and Uttarakhand are expected to experience a cold day today. IMD further predicted thunderstorms and lightning over Andaman and Nicobar Island during the next 2-3 days.

Meanwhile, the air quality in Delhi-NCR deteriorated and was registered in the severe category this morning. According to the Central Pollution Control Board, the average Air Quality Index (AQI) of the National Capital was recorded at 403 as of 6 AM today.

**PRIYA/0622HRS**

**T-20 CRICKET**

In Women's Cricket, India successfully defended a massive target of 222 to clinch a 30-run victory over Sri Lanka in the fourth T20I of the five-match series at Thiruvananthapuram last night, extending their unassailable lead to 4-nil. Having already sealed the series, India produced another dominant all-round performance, first piling up a mammoth 221 for 2 in their 20 overs before restricting Sri Lanka to 191 for 6 in the stipulated twenty overs. Smriti Mandhana scored 87 runs and was declared Player of the Match. Mandhana also completed her 10,000 runs in women's international cricket. The left-handed batter became the fourth woman batter after Mithali Raj, Suzie Bates and Charlotte Edwards and the second Indian after Mithali to achieve the 10,000-run milestone. The fifth and final match of the series will be played tomorrow at the same venue.

**PARAS EP-II 28.12.2025**

**REV. EVE. BADMINTON NATIONAL CHAMPIONSHIP FINAL**

Surya Charishma Tamiri clinched the Women’s Singles title at the 87th Senior National Badminton Championships in Vijayawada with her victory over Tanvi Patri today. After losing the opening game, Tamiri staged a strong comeback to win the final 17 -21, 21-12, 21-14. In the Men's Singles, Rithvik Sanjeevi S defeated Bharat Raghav in straight games, 21-16, 22-20, to win the title.

In Men’s doubles, the pair of A. Hariharan and Ruban Kumar emerged champions after defeating Mithilesh Krishnan and Prejan 24-22, 21-17 in the final. In the women’s doubles final, former champions Shikha Gautam and Ashwini Bhat K overcame Priya Devi Konjengban and Shruti Mishra 21-14, 21-18 to reclaim the title.

Meanwhile, in the mixed doubles final, Sathwik Reddy K and Radhika Sharma secured the championship with a convincing 21-9, 21-15 win over Ashith Surya and Amrutha P. <><>**RUPESH/NET/1842 HRS**